## దీక్షా దివస్‌ను విజయవంతం చేద్దాం

సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్‌టౌన్, నవంబర్ 26: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఈ నెల 29న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న దీక్షాదివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డికిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నవంబర్ 29న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అమరణ నిరాహార దీక్ష చేపట్టారని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకుందామన్నారు. రాష్ట్ర సాధన కోసం ఆనాడు తెలంగాణ సమాజం కేసీఆర్ వెంట నిలవడడంతో కేంద్రం దిగొచ్చి ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. దీక్షా దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు సబితాఇంద్రారెడ్డి, మహమూద్‌అలీ, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

తాళ్లపల్లిలో ఉచిత వైద్యశిబిరంలో పేదలకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

షాబాద్, నవంబర్ 26: గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వెలన్ ఫౌండేషన్ సీఎస్ఆర్ హెడ్ సురేఖ అన్నారు. మంగళవారం షాబాద్ మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో వెల్స్‌పన్ ఫౌండేషన్, ఏబీవీ దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 140మంది వరకు పాల్గొని వైద్యపరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ... ఉచిత వైద్యశిబిరంలో పేదలందరికీ బీపీ, షుగర్ తదితర వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందించామన్నారు. గ్రామస్తులు కీళ్ల, సాధారణ వ్యాధులకు సంబంధించి వైద్యనిపుణులు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వెల్స్‌పన్ ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, పవన్‌కుమార్, శిరీశ, రమేశ్, ఏబీవీ దవాఖాన సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**శాంతినగర్‌లో..**

**పెద్దఅంబర్‌పేట :** పెద్దఅంబర్‌పేట శాంతినగర్‌లో ఆశ్రయం, హ్యాండ్ ఆఫ్ హోప్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ ఆనంద్ దివాకర్, అనిల్ స్థానికులకు వైద్య పరీక్షలు చేశారు. రక్త పరీక్షలు, ఎక్స్‌రేలు, ఈసీజీ, కంటి పరీక్షలు చేశారు. 60 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఉచితంగా పలు పరీక్షలు చేయడంతోపాటు మందులు సైతం అందజేశామని మెడికల్ క్యాంపు టీమ్ లీడర్ జంగా జయరాజు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వడ్డేపల్లి విజయేందర్‌రెడ్డి, వైద్యులు భరత్, మణివర్మ, కరిష్మ, మనోజ్ఞ, శ్రీధర్, కుసుమ, స్వామి, సామ్యూల్, నరసింహ, రవి, సుబ్రహ్మణ్యం, స్లాప్ ప్రెసిడెంట్ రమేశ్, కాలనీ ప్రెసిడెంట్ శామ్యూల్, డామిని, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం అందరికీ ఆదర్శం

- ప్రజాసంఘాల నాయకులు
- గ్రామాల్లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం
- అంబేద్కర్ విగ్రహాల వద్ద నివాళులు

చేవెళ్లటౌన్: అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న రాజకీయ, దళిత, ప్రజా సంఘాల నేతలు

చేవెళ్లటౌన్, నవంబర్ 26: రాజ్యాంగం అందరికీ ఆదర్శమని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజకీయ, దళిత, ప్రజా సంఘాల నేతలు మాట్లాడుతూ.. రాజ్యాంగం అనేది ఏ దేశంలోనైనా పాలనా వ్యవస్థ, రాష్ట్రాన్ని అమలు చేయడానికి రూపొందించిన పత్రమన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాములు, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, నాయకులు జంగయ్య, శ్రీకాంత్ రెడ్డి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**భారతదేశానికి రక్షణ కవచం**

**తుర్కయాంజాల్ :** భారతదేశానికి రక్షణ కవచం భారత రాజ్యాంగమని బీఎస్పీ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు పట్నం రమేశ్ కురుమ అన్నారు. 75వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా తుర్కయాంజాల్ మున్సిపాలిటీ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

**కొత్తూరులో..**

**కొత్తూరు :** మండల పరిధిలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. మహాత్మాగాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పనులు ప్రారంభించారు. వంద రోజులు పూర్తి చేసుకున్న కూలీలను, గ్రామ పంచాయతీల్లో పచ్చదనం పెంపొందించడంలో పనిచేసిన వాచ్, వార్డ్, వన సేవకులను సన్మానించారు. సిద్దాపూర్ గ్రామ పంచాయతీ వద్ద పండ్ల తోటల పెంపకం కోసం మునగ మొక్కలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో అరుంధతి, ఎంపీవో విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ కూలీలు, వససేవక్, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

**రాజ్యాంగం పరిరక్షణకు పాటుపడాలి**

**కడ్తాల్ :** రాజ్యాంగం పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ అన్నారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి వివిధ పార్టీలు, యువజన, విద్యార్థి, కుల సంఘాలకు చెందిన నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శమని తెలిపారు. రాజ్యాంగంలో పొందుపర్చిన హక్కులు, చట్టాలు ఎంతో విశిష్టమైనవన్నారు. అంతకుముందు నాయకులు భారత రాజ్యాంగం సంవిధానంపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తుర్కయాంజాల్: అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

కొత్తూరు : పంచాయతీల్లో పచ్చదనానికి కృషి చేసిన ఉద్యోగులను సన్మానిస్తున్న ఎంపీడీవో అరుంధతి

కడ్తాల్: బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు

## అయ్యప్ప మాలధారులకు అన్నదానం

నందిగామ, నవంబర్ 26: మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయంలో మంగళవారం ఆలయ కమిటీ అధ్యక్షుడు జిల్లెల బాల్‌రెడ్డి అయ్యప్ప మాలధారులకు, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గిరీశ్‌నాయర్ గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కుటుంబ వివరాల నమోదుకు హెల్ప్ డెస్క్

తుర్కయాంజాల్, నవంబర్ 26: సమగ్ర కుటుంబ సర్వే వివరాలు నమోదు చేయించుకోలేని వారి కోసం తుర్కయాంజాల్ మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి తెలిపారు. మున్సిపాలిటి పరిధిలో దాదాపు సర్వే పూర్తయిందని తెలిపారు. సర్వేలో కుటుంబ వివరాలు నమోదు చేసుకోని వారు ఈ నెల 27, 28 తేదీల్లోపు మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ నంబర్లలో 9014491650, 9866294894 సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

**కొనసాగుతున్న కులగణన సర్వే**

**కొత్తూరు :** మండల పరిధిలోని గ్రామాల్లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే మరో మూడు రోజుల పాటు కొనసాగతుందని ఎంపీడీవో అరుంధతి పేర్కొన్నారు. మండల పరిధిలో వివరాలు నమోదు చేయించుకోని కుటుంబ సభ్యులు ఎవరైనా ఉంటే తప్పని సరిగా నమోదు చేయించుకోవాలని సూచించారు. నమోదు చేయించుకోని కుటుంబ సభ్యులు హెల్ప్ డెస్క్ సీనియర్ అసిస్టెంట్ 8790262924 నంబర్‌లో వివరాలు తెలయజేయాలన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆధార్, భూమి, రేషన్ కార్డు తదితర వివరాలు తెలియజేసి సహకరించాలని ఆయన కోరారు.

## 30న తుది ఓటరు జాబితా ప్రదర్శన

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో వెంకయ్య గౌడ్

చేవెళ్ల రూరల్, నవంబర్ 26 : తుది ఓటరు జాబితాలను ఈ నెల 30న ప్రదర్శిస్తామని శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్ అన్నారు. మంగళవారం శంకర్‌పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతన అఖిల పక్ష నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పుల విషయమై రాజకీయ పార్టీల నాయకులతో చర్చించామన్నారు. తుది ఓటరు జాబితాను ఈ నెల 30న ఎంపీడీవో, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సురేశ్, వివిధ పార్టీల నాయకులు బండమీది వెంకన్న, పొడవు శ్రీనివాస్, మల్లేశ్, చంద్రయ్య పాల్గొన్నారు.

## ధాన్యంలో తాలు లేకుండా చూసుకోవాలి

కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఏడీఏ ఆదిలక్ష్మి

కడ్తాల్, నవంబర్ 26: ధాన్యంలో తాలు, మట్టి పెళ్లలు లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని ఏడీఏ ఆదిలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఏవో శ్రీలతతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఆమె పరిశీలించి మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని తెలిపారు. ధాన్యంలో తేమ 17 శాతం ఉండేలా చూసుకోవాలని రైతులకు సూచించారు. ఆమె వెంట ఏఈవోలు రమేశ్, అభినవ్‌రెడ్డి, అనూష, వందన తదితరులు ఉన్నారు.

## దర్గా కమ్యూనిటీ హాల్ పనులు పూర్తి చేయించండి

మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ముస్లిం సంఘాల నాయకులు

బడంగ్‌పేట, నవంబర్ 26: మహేశ్వరంలోని హజరత్ సయ్యదిన కమల్ షావలి దర్గా ముస్లిం కమ్యూనిటీ హాల్ పనులు పూర్తి చేయించాలని మాజీ మంత్రి , ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి మహ్మద్ అబ్దుల్ సమీర్, షేక్ అహ్మద్, షేక్ అజీ బాబా, జలాలొద్దీన్, అబ్రీరుద్దీన్, అబ్దుల్ నవాజ్ తదితరులు మంగళవారం వినతి పత్రం అందజేశారు. గతంలో నిధులు మంజూరైన తర్వాత రద్దు చేశారన్నారు. కమ్యూనిటీ హాల్, దర్గా పనులు పూర్తయితే ముస్లింలు ఎప్పుడు రుణపడి ఉంటారని వారు ఎమ్మెల్యేకు వివరించారు. అందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ తప్పకుండా కమ్యూనిటీ హాల్ పనులు పూర్తి చేయిస్తానని భరోసా ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. గతంలో ముస్లింల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 175 కోట్ల నిధులు రద్దు చేసిందన్నారు. దీంతో పనులు మధ్యంతరంగా నిలిపివేశారన్నారు. మైనార్టీ కాలనీలలో గత ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించిందని తెలిపారు. రద్దు చేసిన నిధులు విడుదల చేయాలని కోరారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నిధులు ఇవ్వాలన్నారు.

## మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

చేవెళ్లలో నంబర్ ప్లేట్ లేని 17 వాహనాలను సీజ్ చేసిన రాజేంద్రనగర్ ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ బాలాజీ

చేవెళ్లటౌన్, నవంబర్ 26: మైనర్లు వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని రాజేంద్రనగర్ ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ బాలాజీ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని శంకర్‌పల్లి చౌరస్తాలో ఉన్న హన్‌మాన్ ఆలయం వద్ద చేవెళ్ల ట్రాఫిక్ సీఐ వెంకటేశం అధ్వర్యంలో నంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నంబర్ ప్లేట్ లేని 17 వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల ట్రాఫిక్ సిబ్బంది, వాహనదారులు తదితరులు ఉన్నారు.

## కొనసాగుతున్న కంటి శుక్లాల శస్త్ర చికిత్సలు

ఆమనగల్లులో కంటి శుక్లాల శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారితో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు

ఆమనగల్లు, నవంబర్ 26: ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి శుక్లాల శస్త్ర చికిత్సలు కొనసాగుతున్నాయి. పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసి కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో కొందరికి మంగళవారం కంటి శుక్లాల శస్త్ర చికిత్సలు చేశారు. మిగిలిన వారికి బుధవారం ఆపరేషన్లు చేస్తామని చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, నరేందర్ గౌడ్, జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్, మల్లయ్య, మల్లేష్ నాయక్, రమేష్ గౌడ్, కొండల్ యాదవ్, రమేశ్‌నాయక్, కొండల్‌రెడ్డి, రఘు, శివ,యాదయ్య, శేఖర్, శ్రీపతి, రవి యాదవ్, అభినవ్, శ్రీను, మహేశ్, మల్లేశ్‌నాయక్, కల్యాణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# దేవునిఎర్రవల్లిని మున్సిపాలిటీలో కలపొద్దు

రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డికి వినతి పత్రం అంజేస్తున్న దేవునిఎర్రవల్లి గ్రామస్తులు

చేవెళ్ల రూరల్, నవంబర్ 26: మండల పరిధిలోని దేవునిఎర్రవల్లి గ్రామాన్ని చేవెళ్ల మున్సిపాలిటీలో కలపొద్దని మంగళవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డికి వినతిపత్రం అంజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. అక్టోబర్ 2న గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేసి మున్సిపాలిటీలో తమ గ్రామాన్ని కలపొద్దని గ్రామస్తులందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేశామన్నారు. నేటికీ వ్యవసాయ ఆధారిత గ్రామంగా ఉందన్నారు. గ్రామాన్ని మున్సిపాలిటీలో చేరిస్తే అధిక పన్నులు చెల్లించాల్సి వస్తుందని, వ్యవసాయం మీద ఆధారపడి ఉన్న గ్రామస్తులు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. అలాగే జాతీయ ఉపాధి హామీ పథకం మీద ఆధారపడి గ్రామంలో చాలా కుటుంబాలు ఉన్నాయన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో అదిరె బక్కయ్య, అదిరె చంద్రయ్య, సామ రంగారెడ్డి, బేగరి అరుణ్ కుమార్, కరికె శ్రీనివాస్, సామ రాజిరెడ్డి, బి శ్రీనివాస్ గౌడ్, హెచ్.రామకృష్ణ, సి.రమేశ్, సి.శ్రీనివాస్, చింపుల మల్లారెడ్డి, కరికె సత్యనారాయణ, పాటి రవీందర్ రెడ్డి, ఎర్రవల్లి రాంరెడ్డి, అదిరె మహిపాల్, యాదగిరి తదితరులు ఉన్నారు.

ఆమనగల్లులో జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఆమనగల్లు, నవంబర్ 26 : రైతులు, కార్మికుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా నాయకుడు కానుగుల వెంకటయ్య డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, కర్షక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా తలపెట్టిన మహాధర్నాలో భాగంగా హైదరాబాద్– శ్రీశైలం జాతీయ రహదారిపై ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం ఆయన మాట్లాడుతూ.. కార్మిక చట్టాలను విభజించి కార్మిక హక్కులను కాలరాస్తున్నదని మండి పడ్డారు. కార్యక్రమంలో సీఐటీయూ ఏరియా కన్వీనర్ పెంటయ్య, కెవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నయ్య, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శివశంకర్, ప్రజాసంఘాల నాయకులు కుర్మయ్య, పోచయ్య, శంకర్, పవన్, సురేందర్, జహంగీర్, హంసమ్మ, రాములు, యాదమ్మ పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్య సేవలందిస్తున్నాం

కందుకూరు, నవంబర్ 26 : పేదలకు లయన్స్‌క్లబ్ మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు జిల్లా వైస్ గవర్నర్ డాక్టర్ మహేంద్రకమార్ రెడ్డి తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కందుకూరు ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ వ్యాధి నిర్ధారణ చికిత్స శిబిరం మంగళవారం నిర్వహించారు. చికిత్స వచ్చిన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,మారుతున్న జీవనశైలిలో వ స్తున్న వ్యాధుల్లో మధుమేహ వ్యాధి అని పేర్కొన్నారు. వ్యాధి గ్రస్తులు భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. తగిన జాగ్రత్తలను పాటించాలని సూచించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు.

## నాటు సారా విక్రయిస్తే చర్యలు తప్పవు

మాడ్గుల, నవంబర్ 26: నాటు సారా తయరు చేసినా, విక్రయించినా చర్యలు తప్పవని ఆమనగల్లు ఎక్సైజ్ సీఐ బద్యానాథ్ హెచ్చరించారు. మంగళవారం మండల పరిధిలోని పలు తండాల్లో సీఐ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. చిన్యతండా, మన్యాతండా, దిల్‌వార్‌ఖాన్‌పల్లి గ్రామాల్లో నాటు సారా తయరీదారులు, సరఫరా, అమ్మకం, బెల్లం పానకం తయారీదారులపై దాడులు నిర్వహించారు. వారిలో చిన్యాతండాకు చెందిన నేనావత్ గుండు, నేనావత్ దస్లీ, నేనావత్ సక్రులు, మన్యతండాకు చెందిన లాలు నాయక్, దిల్‌వార్‌ఖాన్‌పల్లి గ్రామానికి చెందిన బావాజీ ఈదయ్య, ఐదు గురిపై కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు. వీరిలో ఒకరిని అరెస్టు చేయగా నలుగురు పరారీలో ఉన్నట్లు తెలిపారు. అలాగే వివిధ కేసుల్లో పట్టుబడిన 16 మంది నిందితులను స్థానిక తహసీల్దార్ వినయ్ సాగర్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఆయన తెలిపారు. 16 లీటర్ల నాటు సారా, 50 కేజీల బెల్లం,10 కేజీల పట్టిక స్వాధీనం చేసుకున్నామన్నారు. వంద కిలోల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి, 3 బిందెలు స్వాధీనం చేశామని తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శంకర్, నర్సింహ, బాబు, శ్రీను సిబ్బంది పాల్గొన్నారు.

## పకడ్బందీగా సమగ్ర సర్వే వివరాల నమోదు

చేవెళ్లటౌన్, నవంబర్ 26: సమగ్ర కుటుంబ సర్వే వివరాలను పకడ్బందీగా తప్పులు లేకుండా నమోదు చేయాలని ఎంపీవో విఠలేశ్వర్‌జీ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వివరాల నమోదు కొనసాగుతున్నది. మంగళవారం ఆయన వివరాల నమోదును పరిశీలించారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

ఆమనగల్లు, నవంబర్ 26: సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీఐ ప్రమోద్‌కుమార్ అన్నారు. మంగళవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో మత పెద్దలకు సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐ మాట్లాడారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో అరికట్టవచ్చన్నారు. రాష్ట్రంలో ఇటీవల ఆలయాలు, మసీదులు, చర్చిలపై జరుగుతున్న దాడులను వివరించారు. ఈ సందర్భంగా మత పెద్దలందరూ ప్రార్థన స్థలాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్, వివిధ మతాల పెద్దలు , కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పత్తి రైతులను మోసం చేస్తే చర్యలు తప్పవు

సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఏవో అరుణాకుమారి

మాడ్గుల, నవంబర్ 26: దళారులు పత్తి రైతులను మోసం చేస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి అరుణాకుమారి అన్నారు. పత్తి రైతులను దళారులు మోసం చేస్తున్నారని నమస్తే తెలంగాణ దిన పత్రిల్లో వచ్చిన వార్తకు ఆమె స్పందించి మంగళవారం మండల పరిధిలోని సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రంతో పాటు ఆకుతోటపల్లి కాటన్ మిల్లును ఆమె సందర్శించారు. రైతులను అడిగి వారి సమస్యలను తెలుసుకొన్నారు. పత్తి కొనుగోళ్లపై రైతులకు అవగాహన కల్పించారు. పత్తిని బాగా ఎండబెట్టి తీసుకొస్తే తేమ (8–12శాతం) మద్దతు ధర లభిస్తున్నదని తెలిపారు. ఇప్పటి వరకు 85 వేల క్వింటాళ్ల పత్తిని 2,384 మంది రైతుల ద్వారా సీసీఐ సేకరించిందని తెలిపారు. కార్యక్రమంలోని వ్యవసాయ విస్తరణ అధికారులు జ్యోత్స్నారెడ్డి, వాహిని, సీసీఐ అధికారి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

ఉపాధి పనులను ప్రారంభిస్తున్న ఎంపీడీవో సుజాత

కడ్తాల్, నవంబర్ 26: ఉపాధి హామీ పనులను రైతులు, కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సుజాత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను స్థానిక నాయకులతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ఉపాధి హామీ పనుల్లో భా గంగా రైతులు పశువుల షెడ్లు, ఫాంపాడ్ ని ర్మాణం, పండ్ల తోటల పెంపకం, భూమి చదును తదితర పనులను చేయించుకోవాలని వివరించారు. అనంతరం గ్రామానికి చెందిన భిక్షపతి పొలంలో జామతోట సాగు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, నాయకులు శ్రీ నివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ, జహంగీర్‌అలీ, భిక్షపతి, మల్లేశ్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్‌గౌడ్, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## దీపాలు వెలిగించి.. భక్తితో కొలిచి

పెద్దఅంబర్‌పేట, నవంబర్ 26: కార్తిక మాసం చివరి సోమవారం అర్ధరాత్రి వరకు శివాలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో దీపాలు వెలిగించారు. మండల పరిధిలోని తట్టిఅన్నారంలోని లలితభువనేశ్వరి సమేత చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో దీపాలంకరణ చేశారు. శివనామస్మరణతో ప్రత్యేక పూజలు చేశారు. అర్ధరాత్రి వరకు అభిషేకాలు నిర్వహించారు. ప్రసాద వితరణ చేశారు.

## అంజనేయస్వామి అలయంలో ప్రత్యేక పూజలు

ఆంజనేయస్వామి అలయంలో నిర్వహిస్తున్న ప్రత్యేక పూజల్లో పాల